# కావ్యాత్మ వాదాలు

ఉపన్యాసకుడు

డా.రామక పాండురంగ శర్మ

http://Academy.TeluguThesis.com/

# భామహుడు – దండి (6 వశతాబ్ది)

1. భామహుడు – కావ్యాలంకారః – 6 శతాబ్ది

   శబ్దార్థౌ సహితౌ కావ్యమ్ – (1.శబ్దార్థములు కలిసి కావ్యం. 2. అయినా, అలంకారములే కావ్య సౌందర్య హేతువులు 3. అలంకారాలన్నీ వక్రోక్తి వికల్పాలే; ఇతడు శ్రవ్య కావ్యంలో రసప్రాధాన్యాన్ని ఒప్పుకోలేదు. రసాన్ని కూడా 'రసవదలంకారం' అన్నాడు; అలంకార ప్రాధాన్య వాది)

2. దండి-కావ్యాదర్శః- 6 శతాబ్ది

   శరీరం తావదిష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళిః (1.కావ్యశరీరం ఇష్టార్థ వ్యవచ్ఛిన్నమైన పదసమూహం 2. అలంకారాలు బాహ్య సౌందర్య హేతువులు, అంతస్సౌందర్య హేతువులు శౌర్యాది గుణాలే. అట్లే, కావ్యంలో కూడా గుణాలే సౌందర్య హేతువులు. గుణ ప్రాధాన్య వాది)

http://Academy.TeluguThesis.com/

# 3.వామనుడు (8 వ శతాబ్ది)

- వామనుడు, 8 వ శతాబ్ది, కావ్యాలంకార సూత్రవృత్తిః.
- గుణాలంకారయుక్తార్థౌ (శబ్దార్థౌ) కావ్యమ్ ।

(1.గుణాలంకారాలతో కూడిన శబ్దార్థాలే కావ్యం;

2.రీతి రాత్మా కావ్యస్య । కావ్యమునకు 'రీతి' ఆత్మ; 3. కావ్యాత్మవాదాన్ని ప్రవేశ పెట్టింది యితడే; రీతి ఆత్మ వాది. )

(రీతి ర్నామ గుణాశ్లిష్టః; వైదర్భి, గౌడీ, పాంచాలి రీతులు)

http://Academy.TeluguThesis.com/

# 4.ఆనందవర్ధనుడు (9 వ శతాబ్ది)

- ఆనందవర్ధనుడు, 9 వ శతాబ్ది, ధ్వన్యాలోకః.
- కావ్యస్యాత్మా ధ్వనిః|

( కావ్య శరీరానికి ధ్వని అనేదే ఆత్మ. వస్తు ,అలంకార,రస రూపం.(రస ధ్వని శ్రేష్ఠం.) అది ఉన్నప్పడే అలంకారాలు శోభిస్తాయి, గుణాలు రసధర్మాలు. రీతి అనేది గుణాల సమాహారమే. )

1. కొత్తగా ధ్వని సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.
2. ప్రాచీనుల అలంకార, గుణ,రీతులను ధ్వనికి అంగాలుగా నిరూపించాడు.

ఇతడు ధ్వన్యాత్మవాది.

# మహిమభట్టు (౯ వ శతాబ్ది)

- మహిమభట్టు, ౯ వ శతాబ్ది, వ్యక్తి వివేకః
- అనుమానేంతర్భావం సర్వస్యాపి ధ్వనేః ప్రకాశయితుమ్।

  వ్యక్తి వివేకం కురుతే ప్రణమ్య మహిమా పరాం వాచమ్ ॥

1.శబ్దార్థములే కావ్యం. 2. అభిధా,లక్షణలే చాలు, వ్యంజనా వృత్తి అనుమానంలోనే అంతర్భవిస్తుంది. 3. ధ్వని ఖండనమే ఈయన ప్రత్యేకత.

# 5.కుంతకుడు(10 వ శతాబ్ది)

- కుంతకుడు, 10 వ శతాబ్ది, వక్రోక్తి జీవితమ్.
- వక్రోక్తిః కావ్యజీవితమ్।

1. భామహుని వక్రోక్తినే ఈయన పెంచి పోషించెను. 2. వక్రోక్తి కావ్యాత్మ, ధ్వని కాదు అనెను. శబ్దార్థోభయమే కావ్యం. ఈయన – వక్రోక్తి వాది)

( వక్రోక్తి ఆరు విధాలు – 1. వర్ణవిన్యాస వక్రత 2. పద పూర్వార్ధ వక్రత 3.ప్రత్యయ వక్రత 4. వాక్య వక్రత 5.ప్రకరణ వక్రత 6. ప్రబంధ వక్రత)

# ౬. క్షేమేంద్రుడు(11 వ శతాబ్ది)

- క్షేమేంద్రుడు, 11 వ శతాబ్ది, ఔచిత్య విచార చర్చా
- ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్।

(అలంకారాలైన ఎక్కడ ఉండవలసింది అక్కడ ఉన్నప్పడే శోభ. గుణాలైనా అంతే. ఔచిత్యం మాత్రమే రసాన్ని పోషించగలుగుతుంది. కాబట్టి, ఔచిత్యమే కావ్యాత్మ. ఔచిత్యవాది)

# కావ్యాత్మ వాదాలు

| సంఖ్య | కాలం | అలంకారికుడు | గ్రంథం | ప్రతిపాదన | సిద్ధాంతం |
|---|---|---|---|---|---|
| 1 | 6 శ | భామహుడు | కావ్యాలంకారః | సైషా సర్వైవ వక్రోక్తిః | అలంకార వాది |
| 2 | 6 శ | దండి | కావ్యాదర్శః | ఇష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళిః | గుణవాది |
| 3 | 8 శ | వామనుడు | కావ్యాలంకార సూత్ర వృత్తిః | రీతిరాత్మా కావ్యస్య | రీతి వాది |
| 4 | 9 శ | ఆనంద వర్ధనుడు | ధ్వన్యాలోకః | కావ్యస్యాత్మా ధ్వనిః | ధ్వని వాది |
| 5 | 10 | కుంతకుడు | వక్రోక్తి జీవితం | వక్రోక్తిః కావ్య జీవితమ్ | వక్రోక్తి వాది |
| 6 | 11 | క్షేమేంద్రుడు | ఔచిత్యవిచారచర్చా | ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్ | ఔచిత్యవాది |

http://Academy.TeluguThesis.com/

# ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

http://academy.teluguthesis.com/

సమర్పణ